30-9-2006

ప్రెస్ రిలేషన్స్ విభాగం

**3-10-2006 నుండీ యునైటెడ్ వెస్టర్న్ బ్యాంకు లిమిటెడ్ శాఖలన్నీ భారతీయ పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు లిమిటెడ్ (ఐడిబిఐ) శాఖలుగా కార్యకలాపాలు కొనసాగిస్తాయి**

భారత ప్రభుత్వం 3-10-2006 నుండీ యునైటెడ్ వెస్టర్న్ బ్యాంకు లిమిటెడ్ బ్యాంకును భారతీయ పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు లిమిటెడ్‌లో విలీనం చేసే పథకాన్ని మంజూరు చేసి అమలు చేస్తోంది. 3-10-2006 నుండీ యునైటెడ్ వెస్టర్న్ బ్యాంకు లిమిటెడ్ శాఖలన్నీ ఐడిబిఐ లిమిటెడ్ శాఖలుగా కార్యకలాపాలు కొనసాగిస్తాయి.

3-10-2006 నుండీ యునైటెడ్ వెస్టర్న్ బ్యాంకు లిమిటెడ్ డిపాజిటర్ దార్లతో సహా వినియోగదార్లు అందరు ఐడిబిఐ వినియోగదార్లుగా వారి ఖాతాలను నిర్వహించవచ్చు. ఐడిబిఐ తగిన ఏర్పాట్లు చేసి మాములుగా యునైటెడ్ వెస్టర్న్ బ్యాంకు లిమిటెడ్ వినియోగదార్లకు సేవలందించే ప్రయత్నం చేస్తోంది.

విలీనీకరణ పథకంలో భాగంగా యునైటెడ్ వెస్టర్న్ బ్యాంకు లిమిటెడ్‌లో నిర్ధారిత తేదీన బ్యాంకు వాటాదార్లుగా నమోదయిన వారికి వారి వాటాల క్లెయిమ్‌కు గాను ప్రతి పూర్తి పెయిడ్ అప్ వాటాకు 'అప్ ఫ్రంట్' చెల్లింపుకు నగదు రూ.28/-లను (ఇన్ పార్షియల్ సాటిస్‌ఫాక్షన్) ఐడిబిఐ చెల్లిస్తుంది. ఈ పథకంలో యూనియన్ వెస్టర్న్ బ్యాంకు లిమిటెడ్ ఆస్తుల వ్యక్తీకరణకు బాధ్యతలు, పూచీలు పోను మిగులు ఏమైనా మిగిలి ఉంటే నిర్ధారిత వ్యవధి తరువాత వాటాదార్లకు ప్రోరేటా పద్ధతిన చెల్లింపును అందజేస్తారు.

జి. రఘురాజ్

డిప్యూటీ జనరల్ మేనేజర్

ప్రెస్ సమాచారం: 2006-2007/462